

చిత్తూరులో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు నివాళి

జననేతకు ఆత్మీయ నివాళి







చిత్తూరులో విజయానందరెడ్డి, బంగారుపాళెం: కరిడివారిపల్లెలో కేక్ కట్ చేస్తున్న సునీల్‌కుమార్ తవణంపల్లెలో కేక్ కట్ చేస్తున్న నేతలు

చిత్తూరు అర్బన్: దివంగత ముఖ్యమంత్రి, జననేత వైఎస్.రాజశేఖరరెడ్డి ఎప్పటికీ జనం గుండెల్లో గూడు కట్టుకుని ఉంటారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిత్తూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంసీ.విజయానందరెడ్డి అన్నారు. రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని మంగళవారం చిత్తూరు నగరంలోని డీసీసీబీ బ్యాంకు ఆవరణలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలతో కలిసి మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. నేతలు చంద్రశేఖర్, బాబు, కేపీ.శ్రీధర్, ప్రకాష్, త్యాగరాజులు, జ్ఞానజగదీష్, రాహుల్‌రెడ్డి, హరిణిరెడ్డి, గాయత్రీదేవి, సూర్య ప్రతాప్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, అంజలి, రజనీకాంత్, ఆను, నారాయణ పాల్గొన్నారు.

- జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలోని వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యురాలు భారతి, నేతలు మధు, కుమార్ పాల్గొన్నారు.
- సంతపేటలో రాష్ట్ర మొదలియార్ విభాగం అధ్యక్షులు జ్ఞానజగదీష్ అన్నదానం చేశారు. పురుషోత్తంరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.
- గంగనపల్లె కూడలిలోని మెప్మా నిరాశ్రయుల కేంద్రంలో ముస్లిం నేతలు అన్నదానం చేశారు. నేతలు ఆనూ, రహమతుల్లా, ఇమ్రాన్, షేరు, మస్తాన్, ఎజర్, జైనుల్లా, నౌషాద్, కౌశర్ పాల్గొన్నారు.

చిరస్మరణీయులు వైఎస్ఆర్

బంగారుపాళెం: పేద ప్రజల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయులని మాజీ ఎమ్మెల్యే, పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. దివంగత నేత రాజశేఖరరెడ్డి 76వ జయంతిని మంగళవారం కరిడివారిపల్లెలో నిర్వహించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ కుమార్‌రాజా, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి ప్రవీణ్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, మహేంద్ర, మండల యువత అధ్యక్షుడు గజేంద్ర, ఎస్సీ, బీసీ, మైనారిటీ సెల్ అధ్యక్షుడు నాగరాజ, మొగిలీశ్వర్, షాకీర్, జిల్లా పార్టీ కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, నాథ్, సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ ఆకారాజేష్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, పాల్గొన్నారు.



యాదమరిలో నేతల నివాళి



అనంతాపురంలో కేక్ కట్ చేస్తున్న నేతలు



గుండ్లపల్లెలో నివాళులర్పిస్తున్న నేతలు



అగరంపల్లెలో అన్నదానం చేస్తున్న నేతలు



పి.కొత్తకోటలో కేక్ కట్ చేస్తున్న నేతలు



పూతలపట్టులో నివాళులర్పిస్తున్న నేతలు

నివాళి

ఐరాల: మండలంలోని ఎర్రేపల్లెకు చెందిన వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత, బంగారుపాళెం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, భార్య పి.రాణి(68) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పూతలపట్టు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్ గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.



రాణి మృతదేహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ సునీల్‌కుమార్

డ్రైవర్‌కు జైలు

చిత్తూరు లీగల్: నిర్లక్ష్యంగా వాహనం నడిపి, బాలుడి మృతికి కారణమైన భరత్ అనే వ్యక్తికి 18 నెలల జైలుశిక్ష విధిస్తూ చిత్తూరులోని మూడో అదనపు జూనియర్ సివిల్ కోర్టు మంగళవారం తీర్పునిచ్చింది. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్వాతి కథనం మేరకు.. 2022 ఆగస్టు 8న స్థానిక సంతపేట వద్ద నగరానికి చెందిన బలరామయ్య, అతని మనవడు దర్శన్ బైక్‌లో వెళుతుండగా మినీ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో దర్శన్ మృతిచెందాడు. ట్రాఫిక్ ఎస్ఐ జయప్ప కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో మినీలారీ డ్రైవర్ తుంకూరుకు చెందిన భరత్‌కు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శిరీష తీర్పునిచ్చారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

తవణంపల్లె: మండలంలోని జి.వడ్డిపల్లెకు చెందిన రజని(40) మంగళవారం అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకుని మృతిచెంది ఉన్నట్లు తవణంపల్లె ఎస్ఐ చిరంజీవి తెలిపారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. శవపరీక్ష రిపోర్టు ఆధారంగా కేసు నమోదు చేస్తామని ఎస్ఐ పేర్కొన్నారు.

రక్షణ కల్పించండి

చిత్తూరు రూరల్(కాణిపాకం): తాను ఆర్మీ ఉద్యోగినని...తమ కుంటుంబంపై రక్త సంబంధీకులే దౌర్జన్యం చేస్తున్నారని, వారి నుంచి ప్రాణ హాని ఉందని.. రక్షణ కల్పించాలని గుడిపాల మండలం బుచ్చన్నకండ్రిగ గ్రామానికి చెందిన మొగిలినాయుడు వేడుకున్నారు. చిత్తూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

టీకాలు వేయాలి

ఐరాల: చిన్నారులకు విధిగా టీకాలు వేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ హనుమంతురావు వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీని సందర్శించి, ఆశాడే సందర్భంగా వైద్యాధికారి రెడ్డెప్ప ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు, ఎంఎల్‌హెచ్‌పీలకు చిన్నారుల టీకాలపై, రక్తహీనతపై శిక్షణ ఇచ్చారు.

వర్క్ఆర్డర్లు పూర్తి చేయకుంటే రిలీవ్ చేస్తాం

చిత్తూరు కార్పొరేషన్: ఏఈలు పెండింగ్‌లో ఉన్న వర్క్ ఆర్డర్లను వారం లోపు పూర్తి చేయకుంటే రిలీవ్ చేస్తామని ట్రాన్స్‌కో అర్బన్ ఈఈ మునిచంద్ర హెచ్చరించారు. మంగళవారం ఈఈ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షతాయన మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వర్క్ ఆర్డర్లను పూర్తి చేయని వారిపై చర్యలు తప్పవన్నారు. డీఈలు ప్రసాద్, ఆనంద్, ఏఈలు, సబ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఈచనేరిలో కేంద్ర బృందం పర్యటన

తవణంపల్లె: చెర్లోపల్లె పంచాయతీలోని గ్రామాల్లో మంగళవారం కేంద్ర బృందం పర్యటించింది. ప్రజలతో మమేకమై సమగ్రమైన వివరాలను సేకరించింది. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ–2025 కార్యక్రమంలో భాగంగా కేంద్ర బృందం అధికారులు హేమంత్, రాజేష్ ఈచనేరిలో ఇంటింటికి వెళ్లి పారిశుధ్యం, మురుగునీటి నిర్వహణ, తడి చెత్త-పొడి చెత్త సేకరణ వివరాలను పరిశీలించారు. సర్వే చేసిన విషయాలను ఆన్‌లైన్‌లో కేంద్రానికి పంపుతామని కేంద్ర బృంద అధికారులు కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎం కన్సల్టెంట్ బాలసుందరం పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా పోలీస్, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, అంగన్‌వాడి వర్కర్లు, స్థానికులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న కేంద్ర బృందం